




# కరపత్రం

SINCE 2014

సోమవారం ఆగస్ట్ 31, 2026 | సంపుటి : 2 | సంచిక : 320 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


# డ్రగ్స్‌పై అవగాహన కల్పించండి



- కంటెంట్ క్రియేటర్లు, యూట్యూబర్లకు ప్రధాని సూచన
- 'మాదకద్రవ్య రహిత భారత్' కోసం ప్రతినబూనాలి
- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపు
- యోగ, ధ్యానం, ఆత్మవిశ్వాసంతో వ్యసనానికి చెక్
- డ్రగ్స్ వ్యసనం నుంచి బయటపడిన వారికి సమాజం అండగా నిలవాలి
- మోదీకి ఉజ్బెకిస్థాన్ అత్యున్నత పురస్కారం
- 'ఒలియ్ దరాజాలి దస్లిక్' అవార్డు.. 36వ అంతర్జాతీయ గౌరవం
- యురేనియం సరఫరాపై భారత్--ఉజ్బెకిస్థాన్ దీర్ఘకాలిక ఒప్పందం

**దిల్లీ:**
క్షణికమైన ఆనందాన్నిచ్చే మత్తు పదార్థాలు ఉజ్వల భవితను దెబ్బతీసి వ్యక్తిగత జీవితాన్ని అంధకారంలోకి నెట్టేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతినబూనాలని యువతకు పిలుపునిచ్చారు. ఎటువంటి మత్తు పదార్థాలకైనా బానిసలు కాకుండా దూరంగా ఉండేలా మానసిక, శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో అవగాహన కల్పించాలని కంటెంట్ క్రియేటర్లు, యూట్యూబర్‌లకు సూచించారు. ఆదివారం మన్‌కీ బాత్ 137వ కార్యక్రమంలో మాట్లాడుతూ..ఈ మేరకు యువతకు దిశానిర్దేశం చేశారు.'మాదక ద్రవ్య రహిత భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి వ్యక్తీ, కుటుంబం, సమాజం, దేశం యావత్తూ కలిసి రావాలని మోదీ ప్రజలకు పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యసనం నుంచి విముక్తులైన వారిని సమాజం అక్కున చేర్చుకుని గౌరవించాలన్నారు. సమాజమద్దతు, యోగ, ధ్యానం, దృఢచిత్తం, ఆత్మవిశ్వాసం ద్వారా మత్తుపదార్థాలకు దూరం కావొచ్చన్నారు. 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత భారత్ సంకల్ప్ అభియాన్' కార్యక్రమాంలో యువత పెద్ద మొత్తంలో హాజరవుతున్నారని పేర్కొన్నారు.
వీధి వ్యాపారుల కోసం తీసుకువచ్చిన 'పీఎం స్వనిధి యోజన' లక్షలాది మంది మహిళలకు ఉపయోగపడుతోందని మోదీ పేథ?న్నారు. దీనిద్వారా దాదాపు 46శాతం మంది మహిళలు తమ వ్యాపారాలను విస్తరించుకుంటూ.. ఆదాయాన్ని పెంచుకుంటున్న అంశాన్ని గుర్తుచేశారు.

2 లో



# కంటతడి పెట్టిస్తున్న నేపాల్ విధ్వంసం విజువల్స్..గాయాలతో తల్లిదండ్రుల కోసం వెతుకుతున్న పసిపిల్లలు

హార్ట్ బ్రేకింగ్ విజువల్స్. నేపాల్ ప్రకృతి విధ్వంసం మిగిల్చిన విషాదానికి సాక్ష్యాలు ఈ చిన్నారులు. ఒంటినిండా గాయాలు, అమాయకపు ముఖాల్లో వర్ణించలేని బాధ, కన్నవారికోసం తల్లడిల్లుతున్న పసిహృదయాలు. రెండేళ్ల చిన్నారి తమ్ముడిని వీపున కట్టుకొని వరదల్లో కొట్టుకుపోయిన తల్లిదండ్రులకోసం వెతుక్కుంటున్న ఐదేళ్ల నేపాల్ చిన్నారి వీడియో సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. విజువల్స్ గుండెలు పిండేస్తున్నాయి. కంటతడి పెట్టిస్తున్నాయి.

2 లో



## టర్కీలో బోటు ప్రమాదం..
## 287 మంది ప్రయాణికులతో వెళ్తున్న పడవ బోల్తా

టర్కీలో ప్రయాణికులతో వెళ్తున్న ఫెర్రీ బోల్తా పడింది. మెర్సిన్ ప్రావిన్స్ లోని నార్త్ సైప్రస్ లో ప్రయాణికులతో వెళ్తున్న బోటు అదుపుతప్పి సముద్రంలో బోల్తాపడింది. నౌకలో ప్రయాణిస్తున్న ప్రయాణీకులు, సిబ్బంది సంఖ్యపై స్పష్టత లేదు. ప్రమాద సమయంలో 267 నుంచి 287 మంది ప్రయాణికులు ఉన్నట్లు అంతర్జాతీయ మీడియా సంస్థల నివేదికలు చెబుతున్నాయి. ప్రయాణికుల్లో ఆరుగురు మృతిచెందినట్లు సమాచారం. కోస్ట్‌గార్డ్ నౌకలు, హెలికాప్టర్లు, ప్రైవేట్ బోట్లతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.



## కొమురం భీ ఆసిఫాబాద్ జిల్లాలో పెద్దపులి సంచారం.. ఎద్దుపై దాడి చేయడంతో మృతి

కొమురం భీం ఆసిఫాబాద్?జిల్లాలో పెద్దపులి సంచారం స్థానికులను భయ భ్రాంతులకు గురి చేసింది. గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతానికి మేతకు వెళ్లిన ఎద్దుపై పెద్దపులి దాడి చేయడంతో మృతిచెందింది. గ్రామానికి సమీపంలో పెద్దపులి కదలికలతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వివరాల్లోకి వెళితే..
కొముురం భీం జిల్లా సిర్పూర్ టి మండలం మేడిపల్లిలో శివారు అటవీ ప్రాంతంలో శనివారం( ఆగస్టు 29) మేతకు వెళ్లిన పశువులపై పెద్దపులి దాడి చేసింది.

2 లో



## అత్యాచారానికి యత్నించి.. అంతమొందించి.. నర్సు మృతి కేసులో పురోగతి

**పహాడీషరీఫ్:**
హైదరాబాద్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన నర్సు (21) కేసులో కొత్త కోణం వెలుగులోకి వచ్చింది. ఆమెను బిహార్ వాసి హత్య చేసినట్లు పోలీసులు తేల్చారు. సైనా ఉల్లా అనే వ్యక్తి కిటికీ నుంచి నర్సు గదిలోకి దూకి..

# ప్రభుత్వ భూముల ధారాదత్తం ఆపాలి

» ఆజామాబాద్‌లో రూ.500 కోట్ల భూమి రూ.87 కోట్లకే?
» ప్రైవేటు వ్యక్తులకు భూమి కట్టబెట్టడంపై ఆరోపణ
» రూ.87 కోట్లు చెల్లించేందుకు ఆయిల్‌ఫెడ్ సిద్ధం
» అయినా ప్రైవేటు వ్యక్తులకే ఎందుకు? అని ప్రశ్న
» రియల్ ఎస్టేట్ ఏజెన్సీగా రేవంత్ సర్కారు: హరీశ్‌రావు
» సీఎంకు లేఖ రాసిన మాజీ మంత్రి



**హైదరాబాద్:**
ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడం ఆపాలంటూ సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు లేఖ రాశారు. హైదరాబాద్‌లోని ఆజామాబాద్‌లో రూ.500 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కేవలం రూ.87 కోట్లకే కట్టబెడుతున్నారని ఆరోపించారు. రూ.87 కోట్లు చెల్లించేందుకు ప్రభుత్వ సంస్థ ఆయిల్‌ఫెడ్ సిద్ధంగా ఉన్నప్పటికీ.. ప్రైవేట్ వ్యక్తులకే ఇస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. రేవంత్ సర్కారు రియల్ ఎస్టేట్ ఏజెన్సీగా మారిపోయిందని విమర్శించారు.



మిగతాది 2లో

## తాళం వేసిన ఇంట్లో చోరీ.. 50 తులాల బంగారు ఆభరణాలు మాయం



మిగతాది 2లో

# కాప్రా చెరువులో నిమజ్జనాలు వద్దు

» పర్యావరణ పరిరక్షణ కోసమే నిర్ణయం: హైడ్రా
» అర్బన్ వెట్‌ల్యాండ్‌గా కాప్రా చెరువు
» జీవవైవిధ్యం, పక్షుల ఆవాసాలకు రక్షణ అవసరం
» 470కిపైగా వలస పక్షులు వస్తున్నాయని వెల్లడి
» నిమజ్జనాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి
» చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలి: స్థానికులు

## ఎంఐఎం ఎమ్మెల్సీ బేగ్ రాజీనామా చేయాలి: రాజాసింగ్

- వైరల్ వీడియో వివాదంపై బేగ్‌ను పార్టీ నుంచి బహిష్కరించిన ఎంఐఎం
- అర్ధరాత్రి రాజీనామా ఎందుకు చేయించారంటూ రాజాసింగ్ ప్రశ్న
- అసదుద్దీన్ ఒవైసీ పూర్తి వివరాలు వెల్లడించాలి
- బేగ్‌పై ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు చేయాలి: బీజేపీ
- అవసరమైతే కోర్టు పర్యవేక్షణలో లేదా సీబీఐ విచారణ జరపాలని డిమాండ్
- వైరల్ వీడియో నిజమా? వెనుక ఉన్నదెవరు?
- బేగ్ సైబర్ క్రైమ్ ఫిర్యాదుపైనా విచారణకు డిమాండ్



2లో..



# తెలంగాణలో 42 రైల్వే స్టేషన్ల అభివృద్ధి

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి
- వికారాబాద్ స్టేషన్ ఆధునికీకరణకు రూ.27 కోట్లు
- ఎస్కలేటర్, 2 లిఫ్టులు, క్యాంటీన్ ఏర్పాటు
- దివ్యాంగులకు ఆధునిక సౌకర్యాలు
- ఈ ఏడాది చివరి నాటికి పనులు పూర్తి
- నాణ్యతతో నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలి: కిషన్‌రెడ్డి



2 లో



# ఆరుతడి పంటలు సాగు చేయాలి: మంత్రి పొన్నం

- ఎల్‌నినో నేపథ్యంలో నీటిని పొదుపుగా వాడాలి
- ప్రతి పొలంలో ఫామ్ పాండ్ తప్పనిసరి
- ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలి
- ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు ప్రయోజనం
- అర్హులందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు
- హుజూరాబాద్--హనుమకొండ మధ్య సూరారం మీదుగా బస్సు సర్వీసు
- గ్రామాల పెండింగ్ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తాం: పొన్నం

**ఎల్కతుర్తి,**
రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్?పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సూరారం, దండేపల్లి, వీరనారాయణపూర్, వల్బాపూర్, ఇందిరానగర్ లో శనివారం 'పల్లెపల్లెకూ పొన్నమన్న,

2 లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
సోమవారం ఆగస్ట్ 31, 2026

## డ్రగ్స్‌పై అవగాహన కల్పించండి

మొదటి పేజీ తరువాయి

**మోదీకి ఉజ్బెకిస్థాన్ అత్యున్నత పురస్కారం**

ప్రధాని మోదీకి మరో అరుదైన గౌరవ పురస్కారం లభించింది. ఉజ్బెకిస్థాన్ అత్యున్నత 'ఒలియ్ దరాజాలి దస్లిక్' పురస్కారాన్ని అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఆయనకు అవార్డు అందజేశారు. ఇది మోదీకి లభించిన 36వ అంతర్జాతీయ పురస్కారం. ఈ అవార్డు అందుకోవడం గర్వంగా ఉందని..దీనిని ఇరుదేశాల మధ్య ఉన్న శాశ్వత బంధానికి అంకితం చేస్తున్నారని ప్రధాని పేర్కొన్నారు. యురేనియం సరఫరా కోసం భారత్-ఉజ్బెకిస్థాన్ దీర్ఘకాలిక ఒప్పందాన్ని చేసుకోనున్నట్లు ప్రకటించారు. మరిన్ని ఒప్పందాలపైనా చర్చలు జరుపుతున్నామన్నారు.

## అత్యాచారానికి యత్నించి.. అంతమొందించి.. నర్సు మృతి కేసులో పురోగతి

మొదటి పేజీ తరువాయి

ఆమెపై అత్యాచారానికి యత్నించాడు. బాధితురాలు ప్రతిఘటించగా.. గొంతు నొక్కి కేకలు వేయకుండా అడ్డుకోవడంతో ఆమె మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు పారిపోతుండగా పట్టుకుని.. విచారించగా నేరం అంగీకరించాడు. సైనా ఉల్లా ఓ రియల్ ఎస్టేట్ సంస్థలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నట్లు గుర్తించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్, భాజపా నాయకులు, కుటుంబ సభ్యులు.. న్యాయం చేయాలని పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు.

**ఏమైందంటే..**

కొత్తగూడెం జిల్లా కేంద్రానికి చెందిన యువతి ఏడు నెలల క్రితం మహేశ్వరంలో ఉంటున్న బంధువుల ఇంటికి వచ్చారు. ఓ ఆసుపత్రిలో నర్సుగా చేరారు. అదే ఆసుపత్రికి చెందిన గదిలో ఉంటున్నారు. శనివారం మధ్యాహ్నం గదికి వెళ్లి.. మళ్లీ ఆసుపత్రికి తిరిగిరాలేదు. యాజమాన్యం ఫోన్ చేసినా స్పందించకపోవడంతో.. ఆమె ఉంటున్న గదికి సిబ్బందిని పంపించారు. గది తలుపులు లోపలి నుంచి గడియపెట్టి ఉండటంతో కిటికీ సందులోంచి చూడగా ఆమె నేలపై పడి ఉంది. తలుపు విరగ్గొట్టి లోపలికి వెళ్లారు. అప్పటికే ఆమె మృతి చెంది ఉంది. సమాచారం అందుకున్న పహాడీషరీఫ్ పోలీసులు క్లూస్ టీంతో ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఒంటిపై గాయాలు గమనించి.. ఆమె మృతిపై అనుమానముందని బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## తెలంగాణలో 42 రైల్వే స్టేషన్ల అభివృద్ధి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

**వికారాబాద్:**

రూ.27 కోట్లతో చేపట్టిన వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణతో పాటు తెలంగాణలో 42 రైల్వే స్టేషన్లు ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రూ.27 కోట్లతో వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చేపట్టినట్టు వివరించారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఎస్కలేటర్, 2 లిఫ్టులు, క్యాంటీన్, దివ్యాంగులకు ఆధునిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. వికారాబాద్ ప్రాంత అభివృద్ధికి రైల్వే కనెక్టివిటీ ఎంతో కీలకమని, ఆధునికీకరణ పనులు పూర్తయిన తర్వాత ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుతాయని పేర్కొన్నారు.

## కాప్రా చెరువులో నిమజ్జనాలు వద్దు

మొదటి పేజీ తరువాయి

జీవ వైవిధ్యానికి ప్రతీకగా, నగర పర్యావరణ సమతుల్యతకు కీలకమైన వెట్‌ల్యాండ్‌గా గుర్తింపు పొందిన కాప్రా చెరువులో గణేష్ నిమజ్జనాలకు వెసులుబాటు లేదని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. శనివారం ఆయన కాప్రా చెరువు అభివృద్ధి పనులను పరిశీలించారు.

అనంతరం భాగ్యనగర్ ఉత్సవ సమితి స్థానిక ప్రతినిధులతో మాట్లాడి పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా గణనాథుల నిమజ్జనాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. కాప్రా చెరువు అర్బన్ వెట్‌ల్యాండ్ జాబితాలో ఉందని, ఇక్కడి జీవవైవిధ్యం, పక్షుల ఆవాసాలు దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు.

ఆస్ట్రేలియా, యూరప్‌తోపాటు వివిధ ప్రాంతాల నుంచి 470కిపైగా వలస పక్షులు ఇక్కడికి వస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాప్రా లేక్ రివైవల్ గ్రూప్ ప్రతినిధులు హైడ్రా కమిషనర్‌ను కలిసి చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు. ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా, హైడ్రా ఏసీపీ ఉమా మహేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ.. 50 తులాల బంగారు ఆభరణాలు మాయం

మొదటి పేజీ తరువాయి

నిజామాబాద్ జిల్లా మాక్లూరు మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని ఓ ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం తెల్లవారుజామున చోరీకి పాల్పడ్డారు. 50 గ్రాముల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. వివరాల్లో వెళ్లితే.. గ్రామానికి చెందిన శ్రీనివాస్ రావు రేషన్ డీలర్‌గా పనిచేస్తున్నారు. ఆయన కుటుంబసభ్యులతో కలిసి నాలుగురోజుల క్రితం హైదరాబాద్‌కు వెళ్లారు. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున గుర్తుతెలియని దుండుగులు శ్రీనివాస్ రావు ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డారు. ఇంటి తాళం పగలగొట్టి ఉండటాన్ని గమనించిన స్థానికులు ఉదయం ఇంటి యజమానికి సమాచారం అందించారు. బీరువాలో ఉన్న 50 తులాల బంగారు ఆభరణాలతో పాటు రూ.10వేల నగదు చోరీ అయ్యానని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అనిల్ రెడ్డి పేర్కొన్నారు.

## కొమురం భీ ఆసిఫాబాద్ జిల్లాలో పెద్దపులి సంచారం.. ఎద్దుపై దాడి చేయడంతో మృతి

మొదటి పేజీ తరువాయి

ఈ దాడిలో మేడిపల్లి గ్రామానికి చెందిన మర్సకోల తెలంగాణరావు కు చెందిన ఎద్దు మృతిచెందింది.మేతకు అడవికి వెళ్లి తిరిగి రాకపోవడంతో అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అటవీప్రాంతంలో అధికారులు గాలించగా ఎద్దు మృతదేహం కనిపించింది. ఘటనా స్థలాన్ని పరిశీలించిన అధికారులు పెద్ద పులి దాడిలో ఎద్దు మృతిచెందినట్లు గుర్తించారు.సిర్పూర్? రేంజ్ మేడిపల్లి ప్రాంతం ఉండటంతో పెద్ద పులుల సంచారం పెరిగింది. మేడిపల్లితోపాటు సమీప గ్రామాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, అటవీ ప్రాంతంలోకి వెళ్లొద్దని సూచించారు.

## ఎంఐఎం బేగ్ రాజీనామా.. రాజాసింగ్, బీజేపీ డిమాండ్ ఇదే

**హైదరాబాద్:**

తెలంగాణ రాజకీయాల్లో మిర్జా రెహ్మత్ బేగ్ వ్యవహారం తీవ్ర చర్చకు దారితీసింది. వైరల్ వీడియో, సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఆరోపణల నేపథ్యంలో ఆయనను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు ఎంఐఎం ప్రకటించింది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకే ఈ చర్య తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఎంఐఎం సంయుక్త కార్యదర్శి ఎస్.ఏ. హుస్సేన్ అన్వర్ ప్రకటన విడుదల చేశారు.

ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి బేగ్ సన్నిహితుడిగా రాజకీయ వర్గాల్లో గుర్తింపు ఉంది. అయితే ఆయనకు సంబంధించిన ఓ వివాదాస్పద వీడియో ఆన్‌లైన్‌లో వెలుగులోకి రావడంతో వ్యవహారం ఒక్కసారిగా వేడెక్కింది. వీడియోపై పలు ఆరోపణలు సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో పాటు.. తనను బెదిరిస్తూ, బ్లాక్‌మెయిల్ చేస్తున్నారంటూ బేగ్ హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం. దీంతో వీడియో వెనుక అసలు కథ ఏమిటన్న దానిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**అర్ధరాత్రి రాజీనామా ఎందుకు?**

బేగ్ బహిష్కరణపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రంగా స్పందించారు. ఉమ్రా కోసం సౌదీ అరేబియాలో ఉన్న బేగ్‌ను తిరిగి హైదరాబాద్‌కు ఎందుకు పిలిపించారు? అర్ధరాత్రి ఆయనతో రాజీనామా ఎందుకు చేయించారు? అనంతరం పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేశారంటూ ఎంఐఎంను ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై అసదుద్దీన్ ఒవైసీ ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలని రాజాసింగ్ డిమాండ్ చేశారు. ఇదే సమయంలో సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న లైంగిక నేరాలు, భూవివాదాలు, బెదిరింపులకు సంబంధించిన ఆరోపణలను కూడా ఆయన ప్రస్తావించారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధారణ కాలేదని స్పష్టం చేయాల్సి ఉంది. ఆరోపణల్లో వాస్తవమెంత? అసలు ఏం జరిగిందన్నది దర్యాప్తులో తేలాల్సి ఉంది.

**బీజేపీ డిమాండ్..**

బేగ్‌ను పార్టీ నుంచి బహిష్కరించడం మాత్రమే న్యాయం కాదని తెలంగాణ బీజేపీ స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై స్వతంత్ర, నిష్పక్షపాత, కాలపరిమితితో కూడిన దర్యాప్తు జరగాలని డిమాండ్ చేసింది. వైరల్ వీడియో ఎక్కడి నుంచి వచ్చింది? దాని వెనుక ఎవరున్నారు? వీడియో నిజమైనదేనా? బేగ్ చేసిన సైబర్ క్రైమ్ ఫిర్యాదుకు, వైరల్ వీడియోకు ఏమైనా సంబంధం ఉందా? వంటి అంశాలను అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని బీజేపీ కోరింది. అవసరమైతే కోర్టు పర్యవేక్షణలో విచారణ లేదా సీబీఐ దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేసింది. దర్యాప్తులో రాజకీయ జోక్యం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

**డ్రైవర్ నుంచి ఎమ్మెల్సీ వరకు..**

మిర్జా రెహ్మత్ బేగ్ రాజకీయ ప్రస్థానం ఎంఐఎం ఎమ్మెల్యే వద్ద డ్రైవర్‌గా పనిచేయడం ద్వారా ప్రారంభమైంది. అనంతరం పార్టీలో క్రమంగా ఎదుగుతూ కీలక స్థానానికి చేరుకున్నారు. 2023 ఫిబ్రవరిలో హైదరాబాద్ లోకల్ అథారిటీస్ ఎమ్మెల్సీ స్థానానికి ఎంఐఎం అభ్యర్థిగా బేగ్ పేరును అసదుద్దీన్ ఒవైసీ ప్రకటించారు. అనంతరం ఆయన ఏకగ్రీవంగా ఎన్నికై 2023లో తెలంగాణ శాసన మండలి సభ్యుడయ్యారు. అయితే తాజాగా వైరల్ వీడియో వివాదం, సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న ఆరోపణలు, సైబర్ క్రైమ్ ఫిర్యాదు, పార్టీ బహిష్కరణతో బేగ్ వ్యవహారం రాజకీయంగా సంచలనంగా మారింది. ఈ వ్యవహారానికి సంబంధించిన అసలు వాస్తవాలు అధికారిక దర్యాప్తులోనే వెలుగులోకి రావాల్సి ఉంది.

## ఆరుతడి పంటలు సాగు చేయాలి: మంత్రి పొన్నం

మొదటి పేజీ తరువాయి

పల్లెపల్లెలో ప్రజాపాలన' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.

వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో రివ్యూ చేశారు. హుజూరాబాద్ -- హనుమకొండ వయా సూరారం బస్సు సర్వీసును, పలు అభివృద్ధి పనులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పల్లెల్లో పెండింగ్ సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరించి అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఎల్ నినో నేపథ్యంలో రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని, ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు.

ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు ప్రయోజనం కలుగుతుందని, ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత, పొలంలో ఫాం పాండ్ తవ్వుకోవాలన్నారు. 15 ఏళ్లలోపు బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకాలు వేయించాలన్నారు. తన తండ్రి పేరు సత్తయ్యకు బదులుగా సత్యనారాయణ నమోదైందని, దీంతో తనకు కూడా సర్ నోటీసులు వచ్చాయని తెలిపారు. అర్హత కలిగిన వారు తమ ఓటు పోకుండా చూసుకోవాలని సూచించారు.

అర్హులైన వారికి పింఛన్లు, రేషన్ కార్డులు అందించే బాధ్యత తనదేనన్నారు. అడిషనల్ కలెక్టర్ శేషాద్రి, జడ్పీ సీఈవో గురవయ్య, డీఆర్డీవో మేన శ్రీను, సర్పంచులు భాషబోయిన నీల కొమురయ్య, గొలిపెల్లి సంపత్, పుల్లూరి శ్రీధర్ రావు, పొనగంటి శ్వేత- శ్రీనివాసరావు, అంబాల రాజ్ కుమార్, విద్యుత్ ఏడీ వంశీకృష్ణ, ఏడీఏ ఆదిరెడ్డి పాల్గొన్నారు.

## ఉజ్బెకిస్థాన్‌లో భారతీయులకు 30 రోజులు వీసా ఫ్రీ



భారత పౌరుల కోసం ఉజ్బెకిస్థాన్ 30 రోజుల వీసా రహిత (వీసా-ఫ్రీ) విధానాన్ని ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ ఉజ్బెకిస్థాన్ పర్యటన సందర్భంగా ఆ దేశాధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. దీని ద్వారా భారతీయ పౌరులు ఎలాంటి వీసా లేకుండానే 30 రోజుల పాటు ఆ దేశంలో పర్యటించొచ్చు. ఇరు దేశాల మధ్య పర్యాటకం, వ్యాపార సంబంధాలు, ప్రజల మధ్య అనుసంధానాన్ని పెంచడానికి ఈ నిర్ణయం దోహదపడుతుందని మిర్జియోయెవ్ పేర్కొన్నారు. "భారత్ మాకు నమ్మదగిన వ్యూహాత్మక భాగస్వామి. మా మధ్య వాణిజ్యం గతేడాది 1 బిలియన్ డాలర్లు దాటింది. జాయింట్ వెంచర్ల సంఖ్య పెరిగింది. ఇరు దేశాల మధ్య ప్రతివారం 14 డైరెక్ట్ విమానాలు నడుస్తున్నాయి" అని మిర్జియోయెవ్ పేర్కొన్నారు.

**మోదీకి పురస్కారం**

అంతకుముందు ఇరు దేశాధినేతలు ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల సంబంధాల బలోపేతం, వాణిజ్యం, పెట్టుబడులు, ఆవిష్కరణలు, యూపీఐ, రక్షణ, వంటి అంశాలు వీరి మధ్య చర్చకు వచ్చాయి. 2030 నాటికి 5 బిలియన్ డాలర్ల వాణిజ్యం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య స్నేహాన్ని బలోపేతం చేయడానికి చేసిన కృషికి గాను 'ఒలియ్ దరాజాలి దోస్లిక్' పురస్కారాన్ని ప్రధాని మోదీకి మీర్జియోయెవ్ ప్రదానం చేశారు. విదేశీ నాయకులకు ఉజ్బెకిస్థాన్ ఇచ్చే అత్యున్నత పురస్కారాల్లో ఇదీ ఒకటి. అలాగే, తాష్కెంట్‌లోని భారత మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి విగ్రహానికి ప్రధాని మోదీ నివాళులర్పించారు. 1966 జనవరి 11న 1965 భారత్-పాకిస్థాన్ యుద్ధం తర్వాత జరిగిన శాంతి ఒప్పందంపై (తాష్కెంట్ డిక్లరేషన్) సంతకం చేసిన రోజు రాత్రి తాష్కెంట్‌లో లాల్‌బహుదూర్ శాస్త్రి ఆకస్మికంగా మరణించారు.

## కానిస్టేబుల్‌కు రూ.7 కోట్ల జాక్‌పాట్



పంజాబ్‌లో ఓ పోలీస్ కానిస్టేబుల్‌కు లాటరీలో జాక్‌పాట్ తగిలింది. రాఖీ బంపర్ డ్రాలో రూ.7 కోట్ల ప్రైజ్ మనీని గెలుచుకున్నాడు. ఫిరోజ్‌పుర్ జిల్లా మాల్వాల్ కదీమ్ గ్రామానికి చెందిన గుర్‌ప్రీత్ సింగ్ (28).. 2022లో పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా చేరాడు. ప్రస్తుతం 112 ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్నాడు.

ఇటీవల పనిమీద నగరానికి వెళ్లిన సందర్భంలో ఉద్ధమ్ సింగ్ చౌక్‌లోని ఓ ఏజెన్సీ నుంచి లాటరీ టికెట్ కొనుగోలు చేశానని, అది ఇంతటి అదృష్టాన్ని తెచ్చిపెడుతుందని అనుకోలేదని గుర్‌ప్రీత్ సింగ్ పేర్కొన్నాడు. బంపర్ డ్రాలో మొదటి బహుమతి గెలుచుకున్నట్లు తెలియగానే ఆనందంలో మునిగిపోయానని అన్నాడు. లాటరీ విషయం తెలిసిన వెంటనే గుర్‌ప్రీత్ సింగ్ కుటుంబంతోపాటు ఆయన గ్రామంలో సంబరాలు మొదలయ్యాయి. గుర్‌ప్రీత్ సింగ్ తండ్రి రైల్వే శాఖ మాజీ ఉద్యోగి.

## యూరప్‌లోనే ఎత్తైన పర్వతాన్ని అధిరోహించిన భారత మహిళ



ఉత్తర్‌ప్రదేశ్ లోని సీతాపూర్ జిల్లాకు చెందిన 43ఏళ్ల శివానీ మెహ్రోత్రా యూరప్‌లోనే అత్యంత ఎత్తైన మౌంట్ ఎల్బ్రస్ పర్వతాన్ని అధిరోహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న ఆమె రష్యా లోని మౌంట్ ఎల్బ్రస్‌పై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. వృత్తిరీత్యా యోగా టీచర్ అయిన శివానీ ఫుల్-హాఫ్ మారథాన్‌లతో పాటు 50 కిలోమీటర్ల పరుగును కూడా పూర్తి చేసి అల్ట్రా-రన్నర్‌గా పేరుపొందారు. ఆగస్టు 8న ఆమె ముంబయి నుంచి దుబాయ్ మీదుగా రష్యా చేరుకున్నారు. అనంతరం స్థానిక ట్రెక్కింగ్ కంపెనీ సహకారంతో ఆగస్టు 15న నాలుగు గంటలపాటు ట్రెక్కింగ్ చేసి, మౌంట్ ఎల్బ్రస్ శిఖరాన్ని చేరుకున్నారు. తాజాగా భారత్‌కు తిరిగి వచ్చిన ఆమె తన అనుభవాలను పీటీఐతో పంచుకున్నారు. 'పర్వతాలను అధిరోహించాలని కాలేజీ సమయంలో కలలుకనేదాన్ని. నా కుటుంబసభ్యుల ప్రోత్సాహంతో వాటిని నిజం చేసుకోగలుగుతున్నా. హిమాలయాలలోని పలు ప్రాంతాలతో పాటు కశ్మీర్, లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్‌లలోని పలు పర్వతాలను ఎక్కాను. మౌంట్ కిలిమంజారోనూ అధిరోహించాను. ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించడమే నా ఆశయం. వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమేనని నమ్ముతాను. ఒక ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని సాధించేటప్పుడు వయసు కంటే పట్టుదల, క్రమశిక్షణే ముఖ్యం' అని శివానీ పేర్కొన్నారు.

## సెంచరీతో చెలరేగిన డీజీపీ సీవీ ఆనంద్..

తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ సెంచరీ కొట్టారు. స్వతహాగా క్రికెటరైన ఆయన 'సి-డివిజన్ వన్డే లీగ్ ఛాంపియన్‌షిప్'లో అదరగొట్టారు. సికింద్రాబాద్ క్లబ్ మైదానంలో హైదరాబాద్ జిల్లాతో జరిగిన మ్యాచ్‌లో శతకం (126 నాటౌట్) బాదారు. దీంతో సికింద్రాబాద్ క్లబ్ జట్టు 95 పరుగుల తేడాతో విజయం సాధించింది.సికింద్రాబాద్ క్లబ్ తరఫున ఓపెనర్‌గా బరిలోకి దిగిన సీవీ ఆనంద్.. ఫోర్లు, సిక్సలతో విరుచుకుపడ్డారు. 82 బంతుల్లో 21 ఫోర్లు, 5 సిక్సర్లు బాదారు. బౌలింగ్‌లోనూ ఆయన రాణించారు. 5 ఓవర్లు వేసి.. ఎనిమిది పరుగులు మాత్రమే ఇచ్చి విజయంలో కీలక పాత్ర పోషించారు. ఐపీఎస్ కాకముందు క్రికెట్ ప్లేయర్ అయిన డీజీపీ సీవీ ఆనంద్.. చదువుకునే రోజుల్లోనే అండర్-22కు ఎంపికయ్యారు. సికింద్రాబాద్ క్లబ్ తరఫున ఆడుతూ ఐదు సెంచరీలు సాధించారు. 2019లో అఖిల భారత టెన్నిస్ టోర్నీలోనూ ప్రథమ స్థానం సాధించారు. పలు గోల్ఫ్ టోర్నమెంట్లలోనూ పాల్గొన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
సోమవారం ఆగస్ట్ 31, 2026

# జెండా రాహుల్‌ది, ఎజెండా అమిత్ షాది

**శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్**

'వందేమాతరం' పూర్తి గీతం పాడడం గురించి కాంగ్రెస్ ముస్లిం లీగ్ ఎజెండాతో ప్రవర్తించడం వల్ల ఎక్కడ 'షాబానో 2' లాగా మారిపోతుందో అని ఒక సంశయం బయలుదేరింది.

**రాహుల్ గాంధీ మనుస్మృతిని పట్టుకుని చేస్తున్న రాజకీయం ఏ తీరానికి చేరుతుందో అని,అలాగే కాక్‌రోచ్‌ల .. బొద్దింకల సంగతి ఏమిటని?..**

మనుస్మృతి పేరు చెప్పుకుంటూ రాహుల్ గాంధీ చేస్తున్న ఈ హడావుడి, రాబోయే ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో లేదా పంజాబ్ చుట్టుపక్కల ప్రాంతాల్లో రాహుల్ గాంధీకి కాంగ్రెస్ పార్టీకి ఏమైనా లాభం జరుగుతుందా .. అని ...

ఒక జర్నలిస్ట్ వీడియో ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు ప్రముఖ రాజకీయ సామాజిక విశ్లేషకులు భావు తోర్సేకర్ ఇచ్చిన వివరణ రసవత్తరంగా ఉంది.

**"జెండా రాహుల్‌ది, ఎజెండా అమిత్ షాది"**
అంటూ తోర్సేకర్ చాలా విషయాలు చెప్పాడు.

**రాహుల్ గాంధీ ఏం చేసినా అది అమిత్ షాకు, బిజెపికి లాభం చేకూర్చేలా ఉంటే, మోదీ ప్రభుత్వం ఆయనను ఎందుకు అడ్డుకుంటుంది?**
నువ్వు ముందుకు సాగు, మేము నీ వెంటే ఉన్నాం" అన్నట్లు ఉంటుంది.

**• రాహుల్ గాంధీ చేస్తున్నదంతా అమిత్ షా సృష్టించిన ఒక భ్రమ. ఆ భ్రమ లో రాహుల్ గాంధీ చిక్కుకున్నట్టు నాకు అనిపిస్తుందని అన్నారు.**

**•మీకు గుర్తుండే ఉంటుంది, రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికలకు 4 నెలల ముందు పప్పు యాదవ్, కన్హయ్య కుమార్‌లను పాట్నాకు పంపించారు.అందులో పాపం తేజస్వి యాదవ్ చిక్కుకుపోయాడు.ఎన్నికల షెడ్యూల్ వచ్చేసరికి సీట్ల సర్దుబాటు కూడా కాలేదు, అటు ఇటు పరిగెత్తడం మొదలుపెట్టారు.**

ఓటర్లను, అభ్యర్థులను కూడా సరిగ్గా ఖరారు చేయలేకపోయారు, అప్పుడు పరిస్థితి ఏమైందో మనం చూశాం.

**• రాహుల్ గాంధీ ఓటర్ల సమగ్ర సర్వేసర్వే ఇంత పెద్ద వాతావరణాన్ని సృష్టించారు, కానీ నష్టం ఎవరికి జరిగింది? బిజెపికి అయితే జరగలేదు కదా!**

ఎందుకంటే మీరు ఎవరినైనా ఓడించాలనుకుంటే, ముందు వారి బలాన్ని కూడా చూడాలి.
శత్రువును బలహీనుడిగా భావిస్తూ, "అమిత్ షా భయపడిపోయాడు, మోదీ భయపడ్డాడు, నేను వాళ్లకు భయపడను" అని ప్రతిరోజూ చెబుతున్నారు.

నేనేం భయపడట్లేదు అని రాహుల్ గాంధీ అరుస్తున్నా కానీ వాళ్లు కనీసం నోరు కూడా మెదపట్లేదు.

మోదీ అమిత్ షా మౌనంలో ఏమైనా వ్యూహం ఉందా? అంటే అస్సలు లేదు అని చెప్పాలి. రాహుల్ గాంధీతో పాటు ప్రతిపక్ష నాయకులు కేవలం మీడియాలో నిలవాలనుకుంటున్నారు.

మీడియాలో ప్రతిరోజూ ఓడిపోవడానికి మోదీ సిద్ధంగా ఉంటారు.

మీడియాలో ప్రతిరోజు ఓడిపోయిన సరే..కానీ ఓట్ల లెక్కింపు రోజు మాత్రం బీజేపీ, మోదీ, అమిత్ షా లే గెలవాలి అనేది వారి పంథా.
పశ్చిమ బెంగాల్ ఎన్నికల సమయంలో కూడా మనం ఇదే చూసాము.

**మే 4వ తేదీ వరకు మోదీ, అమిత్ షాలు ఓడిపోతున్నట్లు కనిపించాలి, కానీ మే 4 మధ్యాహ్నం 12 గంటల తర్వాత బెంగాల్ లో బిజెపి గెలవడం మొదలయ్యింది.**

**• ఈరోజు పూణేలో జరిగిన తమాషా గురించి గానీ, అంతకుముందు ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన దాని గురించి గానీ మాట్లాడితే... వాటివల్ల అసలు వచ్చే ఫలితం ఏంటి?**

తాము మనుస్మృతి గురించి మాట్లాడితే మోదీ అమిత్ షా భయపడి పోతారని రాహుల్ గాంధీ అనుకుంటున్నాడు.

**మనుస్మృతి ని విమర్శించడం వల్ల మోదీకి వచ్చే నష్టమేంటి? బీజేపీకి జరిగే నష్టమేంటి?. దీనివల్ల తిరుగులేకుండా హిందుత్వ శక్తులు మరింత ఏకం కావడానికి రాహుల్ గాంధీ తోడ్పడుతున్నాడు.**

ఈ విషయం రాహుల్ గాంధీకి మనం ఎందుకు చెప్పాలి? ఆయనకున్న థింక్ ట్యాంక్ సభ్యులే ఆ పని చూసుకోవాలి, అది కాంగ్రెస్ నాయకుల పని.
ఇదంతా కేవలం ఒక మీడియా యుద్ధం.
నా దగ్గర చాలా సమాచారం ఉంది, కానీ ఈరోజు దాన్ని బహిర్గతం చేసే సమయం కాదు, దేశ ప్రయోజనాల దృష్ట్యా కొన్ని విషయాలు తెలిసినా బయట పెట్టకూడదు అని భావు తోర్సేకర్ అన్నారు.

ప్రస్తుతం రాహుల్ గాంధీకి ప్రతిపక్షాలకు ఉన్న అతిపెద్ద బలం సోషల్ మీడియా.కానీ రాబోయే రోజుల్లో సోషల్ మీడియాకు క్యాన్సర్ వచ్చి, అది వెంటిలేటర్ పైకి వెళ్లడం మనం చూస్తాం.

ఇది నేను ఈరోజు చెబుతున్నాను, రెండు మూడు నెలల తర్వాత మీరందరూ దీని గురించి మాట్లాడుకుంటారు, ఈరోజు నేను కేవలం హింట్ ఇస్తున్నాను అన్నారు.

**ఏ గాలి అలలపై, ఏ ప్రభంజనంపై సవారీ చేస్తూ ఈ కాక్‌రోచ్‌లు వచ్చాయో, ఆకాశంలో ఎగురుతున్న బొద్దింకలు, వాటితో పాటురాహుల్ గాంధీ చివరకు మట్టిలో కలిసిపోతారు.**

"కస్మే వాదే ప్యార్ వఫా సబ్ బాతే హై బాతో కా క్యా" ప్రమాణాలు, బంధాలు అన్నీ మాటలే అనే 50-55 ఏళ్ళ నాటి పాత సినిమా పాట ఉంది కదా.
మీరు ఎంత ఎత్తుకు ఎగిరారనేది ముఖ్యం కాదు, చివరకు ఏం సాధించారనేదే ముఖ్యం.
ఇప్పుడు అందరూ బిద్దింకల హడావుడి చూస్తున్నారు.
ఒక వారం తర్వాత, అంటే సెప్టెంబర్ మొదటి వారం తర్వాత ఈ "విద్యార్థుల గర్జన" అనేది ఎక్కడా వినిపించదు, మీరే మర్చిపోతారు.

**• ఎవరో ఒక అమ్మాయి వచ్చి ఆయనకు ముద్దు పెడుతుంది, వీరంతా పసుపు రంగు టీ షర్టులు వేసుకుంటారు. ఇవన్నీ మీడియా గేమ్‌లు మాత్రమే.ఈ గర్జనలన్నీ మీడియా హడావుడి మాత్రమే.**

**•ఇంకొక 15 రోజులు ఆగండి, పూణే, ముంబై, మహారాష్ట్రల్లో గణేశోత్సవాల పేరుతో ఇటువంటి గర్జనలు నిరంతరాయంగా 10 రోజుల పాటు సాగుతాయి.**

**అప్పుడు గణపతి మహారాజ్ డోలు పట్టుకొని ప్రతి ఊరుకు వస్తాడు.అది ఒక 10-11 రోజుల ముచ్చట.**

**• ఆ తర్వాత దాండియా మొదలవుతుంది. ఒకవేళ పూణేలో జరిగితే దాన్ని గర్జన అంటారు, మరి దాండియాను ఏమనాలి?**

**గణపతిని తెస్తారు, నగారాలు వాయిస్తారు, గణేష్ మండపాల వద్ద అందరూ నాట్యాలు చేస్తారు, డీజే చప్పులతో నిమజ్జనం చేస్తారు. అది ఒక మహా గర్జన. అక్కడ డాన్స్ చేసేది ముసలివాళ్లు కాదు, వాళ్లు జెన్-జీ యువత.**

**• ప్రస్తుతం డాన్స్ చేస్తున్న ఈ జెన్-జీ పరిస్థితి ఎలా ఉందంటే... ఒక చిన్న పిల్లాడికి కొత్త బొమ్మ దొరికితే ఎలాగైతే దాన్నే పట్టుకుని కూర్చుంటాడో, వేరే దేనివైపు చూడడో, కనీసం లాలిపాప్‌ను కూడా పట్టించుకోడో, ఆ కొత్త బొమ్మే అంత ప్రాణంగా చూసుకుంటున్నట్టు ఉంది.**

ఇప్పుడు తల్లడిల్లిపోతున్న మీడియా, దర్బారీ మీడియా మరియు ఆ 'మంద భక్తుల' పరిస్థితి కూడా అలాగే ఉంది.

**మోదీ బిజెపి అభిమానులను అంధ భక్తులు అంటారు, పోనీ అలాగే అంధ భక్తులే అనుకుందాం.కానీ ఒక మంద బుద్ధి కలిగిన నాయకుడి వెనుక పరిగెత్తే వాళ్లు 'మంద భక్తులు' కాదా?**

**• నాలుగు లేదా ఆరు నెలల తర్వాత యూపీ ఎన్నికల ఫలితాలు వచ్చినప్పుడు కానీ వాళ్ల తలకెక్కదు. "అయ్యో ఇదంతా తారుమారైపోయింది" అని అప్పుడు వాపోతారు.**

నేను బీహార్, బెంగాల్ ఎన్నికలప్పుడు కూడా ఇదే జరిగింది.

**మోదీ బిజెపి అభిమానం అండర్ కరెంట్ కాదు, వండర్ కరెంట్.**

**• షాక్ తగిలినప్పుడే దాని తీవ్రత తెలుస్తుంది. వైరు కనిపించదు కానీ షాక్ మాత్రం గట్టిగా తగులుతుంది, దాన్నే వండర్ కరెంట్ అంటారు.**

కాబట్టి రాహుల్ గాంధీ తదితరులు చేస్తున్న పనుల గురించి అర్థం చేసుకోండి, వాళ్లు తమలో తాము చాలా సంతోషంగా ఉన్నారు.

**అందరూ ఇప్పుడు ఐన్‌స్టీన్ మాటలను గుర్తు చేసుకోవాలి."మూర్ఖులు ఎల్లప్పుడూ అమితమైన ఆత్మవిశ్వాసంతో ఉంటారు" అని ఐన్‌స్టీన్ అన్నారు.**

మీరు రాహుల్ గాంధీని చూస్తే ఆ ఆత్మవిశ్వాసం నిండుగా ఉన్నట్టు కనిపిస్తారు.కానీ ఆ ఆత్మవిశ్వాసం నుండి చివరకు ఏం వస్తుందో కూడా మనం చూడాలి కదా?

**12 ఏళ్ళు గడిచిపోయాయి, రాహుల్ గాంధీ ఏమి చేస్తున్నాడు? దేశాన్ని జోడించడం (దేశ్ జోడో) చేస్తున్నాడు. భారత్ నిజంగానే జోడించబడుతుందా?**

**• ఇండియా కూటమి ఏమైంది ఇప్పుడు?**
కాబట్టి ఇదంతా కేవలం మీడియా ఆట.
అంతా మీడియాలోనే నడుస్తుంది.

**ఈ మతిలేని పనులు చేస్తూ చేస్తూ మన దేశ మెయిన్‌స్ట్రీమ్ మీడియా ఇప్పటికే నాశనమైపోయింది. ఇక తర్వాత వంతు సోషల్ మీడియాది.**

**• హిందీలో ఒక సామెత ఉంది కదా... "వంద దెబ్బలు సోనారివి అయితే, ఒకే ఒక్క దెబ్బ లోహారి ది" కంసాలి వంద దెబ్బలు, కమ్మరి ఒక్క దెబ్బ అని. మోదీ, అమిత్ షాలు కంసాలీలు కారు, వాళ్లు నగలు చేయరు, వాళ్లు కమ్మరులు.**

ఒక్క దెబ్బతో మొత్తం బాలీవుడ్‌ను నాశనం చేసేశారు.
ఒకప్పుడు మీడియాలో నసీరుద్దీన్ షా, కరణ్ జోహార్, సల్మాన్ ఖాన్, అమీర్ ఖాన్ వంటి వాళ్లు ఊగిపోయేవారు, ఇప్పుడు వాళ్ల పరిస్థితి ఏమైంది?

వ్యవస్థను ఎలా నడపాలో మోదీకి అమిత్ షాక్ తెలుసు.ఒకటి మాత్రం నిజం, శత్రువును తనంతట తానుగా చావనివ్వాలి. అమెరికాలోని ఒరిజినల్ మాఫియా కథ ఒకటి మోదీ శత్రువులకు సరిపోతుంది.

ఒక మర్డర్ కేసులో... ప్రత్యర్థి గ్యాంగ్‌కు చెందిన ఒక వ్యక్తిని పట్టుకుని కాళ్లు చేతులు కట్టేసి కార్ డిక్కీలో గట్టిగా కుక్కే పడేశారు.
దాంతో అతడు చనిపోయాడు.

**ఆ పని చేసిన వారిని కోర్టుకు తీసుకువచ్చినప్పుడు... "అవును, మేము అతడిని బంధించాము నిజమే, కానీ మేము చంపలేదు. అతడు తనను తాను చంపుకున్నాడు" అని వాదించారు.**

**• ఆ వాదనతో కోర్టు ఏకీభవించింది. వాళ్లు కేసు నుండి తప్పించుకున్నారు.వాళ్లు అతడిని డిక్కీలో ఏ విధంగా బంధించారంటే... ఒక మనిషిని అలా చిన్నగా ముడుచుకుని ఉండేలా గట్టిగా కట్టేస్తే శరీరం మొద్దుబారిపోతుంది.చేతులు, కాళ్ళు చాపే ప్రయత్నం చేసినప్పుడు ఆ తాడు మరింత బిగుసుకుని తనకు తానే ఉరి వేసుకున్నట్లు అవుతుంది.చివరకు అతడు డిక్కీ లోపలే చనిపోయాడు, కానీ కోర్టు కూడా వారు కేవలం బంధించారని, ఉరి తీయలేదని, ఆ తాడును అతడే బలంగా లాగడం వల్ల ఉరి పడిందని అంగీకరించాల్సి వచ్చింది.**

ప్రస్తుతం భారత రాజకీయాల్లో జరుగుతున్న ఆట కూడా సరిగ్గా అటువంటిదే.ఇది పొలిటికల్ సైన్స్‌లో నేర్పించరు, ఇది మాఫియా క్రైమ్ స్టోరీల నుండి నేర్చుకోవాలి.

**• రాహుల్ గాంధీ, ప్రతిపక్షాలు తమ చేతులను, కాళ్ళను తామే ఆ విధంగా బంధించుకున్నారు.ఒళ్ళు నొప్పులుగా ఉందని చేతులు, కాళ్ళు చాపే ప్రయత్నం చేసినప్పుడల్లా తమకు తామే ఉరి వేసుకుంటున్నారు.**

బీహార్‌లో, మహారాష్ట్రలో, బెంగాల్‌లో జరిగింది ఇదే.

**అసలు రాహుల్ గాంధీ టార్గెట్ ఏంటి? ఉదాహరణకు మీ అబ్బాయి చదువు కోసం అమెరికా వెళ్లాలనుకుంటే... మొదట అక్కడ అడ్మిషన్ తీసుకోవాలి, అన్నీ ఖరారు చేసుకోవాలి, ఆపై వీసా తీసుకోవాలి, టికెట్ బుక్ చేసుకోవాలి.టికెట్ తీసుకున్నాక సరైన ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లాలి. ఢిల్లీ ఎయిర్ పోర్టుకు వెళ్లాల్సిన వాడు చెన్నై ఎయిర్ పోర్టుకు వెళితే విమానంలో ఎక్కనివ్వరు కదా.**

**• ఎక్కడికి చేరాలో ఆ సన్నద్ధతతో బయలుదేరితేనే అనుకున్న చోటుకు చేరుకుంటారు.కానీ రాహుల్ గాంధీకి తాను ఎక్కడికి వెళ్లాలో తనకే తెలియదు, ఆయన వెనుక పరిగెత్తే వాళ్లకు కూడా తెలియదు.**




ఒక విషయం గమనించండి, మోదీ అమెరికా కో లేదా యూఏఈకో వెళ్తే... అమిత్ షా, అజిత్ దోవల్, జైశంకర్, నిర్మలా సీతారామన్ వంటి వాళ్లంతా తమ పనులు వదిలేసి ఆయన వెనకాలే వెళ్తారా?.. లేదు కదా!. వాళ్లు తమ తమ స్థానాల్లో ఉండి పనులు చూసుకుంటారు.
మోదీ గారితో పాటు కొందరు ముఖ్యమైన అధికారులు మాత్రమే వెళ్తారు.

కానీ పూణేలో ఏం జరిగిందో మనం చూశాం... శ్రీనేత్ డాన్స్ చేస్తోంది, పవన్ ఖేడా డాన్స్ చేస్తున్నాడు, శివసేన ప్రతినిధి సుష్మ అంధారే కూడా డాన్స్ చేస్తోంది.

**కాంగ్రెస్ నాయకులంతా అక్కడే పూణేలో డాన్స్ చేస్తున్నారు, ఆ సమయంలో ఢిల్లీలో కాంగ్రెస్ అనేదే లేదు.యుద్ధం ఇలా చేయరు.కమాండర్ ఎక్కడైతే ఉంటాడో సైన్యం అంతా అక్కడ ఉండదు, సైన్యం నలుమూలలా విస్తరించి ఉండాలి.**

కానీ వీళ్లు ఎక్కడికి వెళ్లినా మొత్తం సైన్యాన్ని వెంటబెట్టుకుని వెళ్తారు, అలా కుదరదు. అందుకే చెబుతున్నా, రాహుల్ గాంధీ ఏం చేస్తున్నారో పాపం ఆయనకే తెలియదు.

నేను ఒకసారి గొర్రెల కాపరులను చూశాను. వందల వేల గొర్రెల వెనుక ఒకరిద్దరు కాపరులు నడుస్తూ ఉంటారు.
కానీ ఆ గొర్రెలు ఎప్పుడూ తల పైకెత్తి ముందున్న దారిని చూడవు, కేవలం తమ ముందున్న గొర్రె కాళ్ళను మాత్రమే చూస్తూ నడుస్తాయి.

ముందున్న గొర్రె నడుస్తోంది కాబట్టి అదే దారి అనుకుంటాయి, సొంత తెలివితో దారి వెతుక్కోవు.

ఇప్పుడు పవన్ ఖేడా అయినా, మల్లికార్జున ఖర్గే అయినా కేవలం రాహుల్ కాళ్ళ వైపే చూస్తూ ఆయన వెనకాలే నడుస్తున్నారు, అది ఎక్కడికి తీసుకెళ్తుందో వాళ్లకే తెలియదు.

**కాబట్టి వీరికి ఎటువంటి స్పష్టమైన లక్ష్యం లేదు. మీరు మోదీ-షాలను ఓడించాలనుకుంటే వారిని ఎన్నికల బరిలో ఓడించాలి తప్ప మీడియా వార్తల్లో కాదు.**

వీళ్లేమో మీడియా వార్తల్లో మునిగి తేలుతున్నారు.
మరోవైపు చూడండి, గత రెండు నెలలుగా అమిత్ షా లేదా నరేంద్ర మోదీకి సంబంధించిన పెద్ద వార్తలేవీ మీడియాలో రావడం లేదు.

మహా అయితే నితిన్ గడ్కరీ కొత్త టీమ్ వచ్చిందనో లేదా ప్రశాంత్ కిశోర్ గెలిచారనో వార్తలు వచ్చాయి తప్ప బీజేపీకి సంబంధించిన పెద్ద హడావుడి ఏమీ లేదు.

మొత్తం మీడియా, సోషల్ మీడియా అంతా రాహుల్ గాంధీ, కాక్‌రోచ్ లతోనే నిండిపోయింది.
కానీ దీనివల్ల సాధించింది ఏంటి? వార్తలను ఓట్లుగా పరిగణించలేము కదా!.

కానీ గత మూడు నాలుగు నెలలుగా బిజెపి క్షేత్రస్థాయిలో ఉత్తరాఖండ్, ఆర్ఎస్ఎస్, పంజాబ్ లలో తన పని తాను చేసుకుపోతోంది.

**కాబట్టి రాహుల్ గాంధీ వ్యూహం ఏంటి? అని మనం ప్రశ్న ఎలా వేసుకుంటే... కపిల్ శర్మ షోలో రాహుల్ గాంధీ వ్యూహం గురించి మాట్లాడినట్లు ఉంది, దానికి అర్థమే లేదు.**

రాహుల్ గాంధీకి ఆ క్షణంలో మైండ్‌లోకి ఏది వస్తే అదే ఆయన వ్యూహం, దానికి ముందస్తు ప్రణాళిక ఏమీ ఉండదు.మీకు గుర్తుండే ఉంటుంది, మల్లికార్జున ఖర్గే పుట్టినరోజు నాడు వీరంతా జంతర్ మంతర్ వద్ద కాక్‌రోచ్ జనతా పార్టీ ఉద్యమం అంటూ బయలుదేరి ప్రధాని ఇంటి గేటు ముందు పడుకున్నారు.ధర్నాలు చేస్తూ ఆడుకుంటున్నారు, ఆడుకోనివ్వండి.

కానీ నాకు ఒకటి అర్థం కాదు, ఈ "జెన్-జీ"లని ఢిల్లీ కాలనీల నుండి, మహారాష్ట్ర, జైపూర్ స్కూళ్ల నుండి జనాలు తరిమికొడుతున్నారు.ఎక్కువ మాట్లాడితే కొడుతున్నారు, కార్ల అద్దాలు పగలగొడుతున్నారు.

వార్తలు వస్తున్నాయి కానీ చివరకు ఏం తేలుతోంది?
మీరు అన్ని బీజేపీ పాలిత రాష్ట్రాలకు వెళ్తున్నారు కదా!
మరి ఉత్తరప్రదేశ్‌కు ఎందుకు వెళ్లడం లేదు? అక్కడ యోగి బాబా పోలీసులకు మాటలు తెలియవు.
మీరు జెండాలు, ఎజెండాలతో వస్తే యోగి పోలీసులు దండాలతో లాఠీలతో సమాధానం చెబుతారు తప్ప నోటితో మాట్లాడరు.

**జార్ఖండ్‌లో బిజెపి ప్రభుత్వం లేదు కాబట్టి వెళ్లట్లేదు సరే.. మరి యూపీలో బిజెపి ప్రభుత్వమే ఉంది కదా, త్వరలో ఎన్నికలు కూడా జరగబోతున్నాయి కదా!.మరి వీరెవరూ యూపీ వైపు ఎందుకు వెళ్లడం లేదు?**

ఎందుకంటే అక్కడ ఉన్నది అమిత్ షా పోలీసులు కాదు, యోగి బాబా పోలీసులు అని వాళ్లకు తెలుసు. వాళ్లు మాటలతో కాదు చెప్పులతో కాదు, బుల్డోజర్లతో నలిపేస్తారు.

**• ఇక ఇందులో వ్యూహం ఎక్కడుంది? మరో పెద్ద చర్చ ఏంటంటే... కాంగ్రెస్ తన శక్తినంతా 'వందేమాతరం' పైనే కేంద్రీకరించి కొత్త కొత్త ఆలోచనలు చేస్తోంది.చేతిలో ఏమీ లేనప్పుడు తిట్టడం మొదలుపెడతారు.**

పవన్ ఖేడా అయితే తిట్టడంలో జాతీయ రికార్డు సృష్టించేలా ఉన్నాడు.రాహుల్ గాంధీ నన్ను ఎంపీ ని చేసేశాడు, ఇక ఈ తిట్లతో మంత్రిని కూడా చేస్తాడేమో అని అనుకుంటున్నాడు.

వందేమాతరం వ్యవహారంపై ఒక ఆసక్తికరమైన కామెంట్ చూశాను. రాహుల్ గాంధీ మోదీతో పోరాడుతూ పోరాడుతూ చివరకు దేశంతోనే పోరాడటం మొదలుపెట్టాడు.

**• తాము ఏం చేస్తున్నామో వాళ్లకే అర్థం కావట్లేదు. యూపీలో ఎన్నికలు ఉన్నాయి, రాహుల్ గాంధీ అందరికీ ఒక భారంలా మారుతారని వాళ్ల మిత్రపక్షాలకు కూడా అర్థం కావట్లేదు, అయినా సరే ఎందుకు ఆయన వెనుక నడుస్తున్నారు?**

**• ఆరాధన హిందీ సినిమాలో ఒక మంచి పాట ఉంది. అందులో ఫరీదా జలాల్, రాజేష్ ఖన్నా కాంబినేషన్‌లో "ఆజ్ సోమవార్ హై" (ఈరోజు సోమవారం) అని ఒక పాట ఉంటుంది.**

**ఆయన ఏది అడిగినా ఆమె అవును అవును అని చెబుతుంది.కానీ చివర్లో "నీకు నాపై ప్రేమ ఉందా?" అని ప్రేమికుడు అడిగినప్పుడు మాత్రం "నా నా నా" లేదు లేదు అని ప్రేమిక చెబుతుంది.**

రాజకీయాల్లో ఓటరు కూడా ఆ ఫరీదా జలాల్ లాంటివారే.మీ రీల్స్ బాగున్నాయి, మీ సోషల్ మీడియా పాటలు బాగున్నాయి, 56 ఇంచుల కోతి అని తిట్టడం బాగుంది అని అన్నింటికీ అవును అంటారు.

కానీ చివరకు ఓటు వేసే సమయానికి మాత్రం "నువ్వు దేనికోసం అయితే ఎదురుచూస్తున్నావో అది నేను ఇవ్వను" అని రిక్త హస్తాలు చూపిస్తారు.

రాహుల్ గాంధీ పాటలు పాడుకుంటూ ఉంటారు, జనాలు ఎంజాయ్ చేస్తారు, కానీ ఓటు వేయడం అనేది ముఖ్యం కదా..

ఓటు వేయించుకోవాలంటే ఎన్నికల్లో పోటీ చేయాలి, దానికి క్యాడర్ కావాలి, అభ్యర్థులు కావాలి. వీరేమో రాజకీయాన్ని ఒక జోక్ లాగా మార్చేశారు.

కానీ మోదీ-షాలు క్లాసికల్ సింగర్స్ లాంటివాళ్లు, వాళ్లు ఇలాంటి గాలి పాటలు పాడరు, సీరియస్‌గా ఎన్నికల పాట పాడి గెలుస్తారు.

రాహుల్ గాంధీకి ప్రతిపక్షాలకు 'షాబానో' అంత సీన్ లేదు, అంత మైండ్ కూడా లేదు.కాక్‌రోచ్‌లు తమ పని చేసి పెడుతున్నాయని, జనాలను మోదీకి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్నాయని వాళ్లు భావిస్తున్నారు.

జనాలు కూడా రోడ్డు పైన మదారి అంటే కోతి ఆట ఆడించేవాడు దమరుకం వాయిస్తూ ఆడిస్తుంటే కాసేపు ఆగి చూసినట్లే చూస్తారు.కానీ వాళ్లు తమ వాచ్ చూసుకుంటూ ఆఫీస్ టైమ్ అయిపోయిందని వెళ్ళిపోతారు తప్ప ఆట ముగిసేవరకు ఆగరు.

కోతి ఆట ఆడించడం వేరు, ఒక ముషాయిరా కవిసమ్మేళనం నిర్వహించడం వేరు.

కానీ రాహుల్ గాంధీ తో పాటు ప్రతిపక్షాలు భ్రమలో ఉన్నాయి. జనాలు వస్తున్నారు కాబట్టి అంతా తమవైపే ఉన్నారని అనుకుంటున్నారు.రెండు వారాలు ఆగండి, పూణేలో అసలు రాహుల్ ఎందుకు వచ్చాడు, గణపతి ఎందుకు వచ్చాడు అనే తేడా కూడా ఎవరికీ గుర్తుండదు.

ఆయన ఉచితంగా డీజే పెట్టాడు కాబట్టి జనాలు వచ్చి డాన్స్ చేశారు, పైగా అక్కడ తినడానికి తాగడానికి ఉచిత వసతులు ఉన్నాయి.
కానీ "దేర్ ఈజ్ నథింగ్ లైక్ ఏ ఫ్రీ లంచ్" (ఉచితంగా ఏదీ రాదు) అంటారు కదా!...
ఉచితంగా వస్తున్న దానికి విలువ ఉండదు.
మనకు నిజంగా బాధ అనిపించేది అఖిలేష్ యాదవ్ కోసమే. ఆయన రాహుల్ గాంధీతో చేతులు కలపాల్సి వచ్చింది. కానీ ఈయనేమో ఏమీ చేయకుండా చివర్లో వచ్చి క్రెడిట్ కొట్టేయాలని చూస్తున్నాడు.

వీరు రాజకీయాన్ని ఒక ఎంటర్‌టైన్‌మెంట్ లాగా భావిస్తున్నారు.పూణే జనాలు చాలా విభిన్నంగా ఉంటారు. సోలాపూర్ వంటి దూర ప్రాంతాల నుండి బస్సుల్లో అమ్మాయిలను తీసుకువచ్చి ఇక్కడ హడావుడి చేశారు, ఆ తర్వాత ఆ అమ్మాయిలే తిడుతూ మళ్లీ క్షమాపణలు చెబుతూ వీడియోలు పెట్టారు.
ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాలి. అన్నింటికంటే ముఖ్యమైన విషయం ఏంటంటే, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఇంకా పూర్తిగా ముగియలేదు. ఎప్పుడైనా సమావేశం షెడ్యూల్ రావచ్చు.
అమిత్ షా ఏం చేస్తున్నారో అర్థం చేసుకోవాలి.
బిజెపి లో సంజయ్ రౌత్ లాగా ప్రతిరోజూ ఉదయాన్నే ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి తమ వ్యూహాలను బయటపెట్టరు.

**• అకస్మాత్తుగా ఒక మూడు రోజుల పార్లమెంట్ సెషన్ పెడితే రాహుల్ గాంధీ ఏం చేస్తారు? పూణే, ప్రయాగ్‌రాజ్ అమ్మాయిలను తెచ్చి పార్లమెంట్‌లో డీజే పెట్టి డాన్స్ ఆడిస్తారా?**

అమిత్ షా సైలెంట్‌గా ఉంటే చాలా డేంజర్
వీళ్లేమో అంతా జోక్ అనుకుంటున్నారు.ఒక పెద్ద కాన్వాయ్ వేసుకుని పూణే వెళ్లారు.

**• ఈ మహారాష్ట్రలోనే ఔరంగజేబు 27 ఏళ్ళు ఉండి ఇక్కడే చనిపోయాడు తప్ప మహారాష్ట్రను జయించలేకపోయాడు.వీళ్లేమో పవన్ ఖేడా, సుప్రియా వంటి వాళ్లను వెంటబెట్టుకుని పూణే వెళ్లారు.**

రాహుల్ గాంధీకి ఒకే ఒక ఎజెండా ఉంది... వీలైనంత త్వరగా ప్రాంతీయ పార్టీలను ఖతం చేసి, ప్రతిపక్షంలో కాంగ్రెస్‌కు మంచి రోజులు తీసుకురావడం.

ఆ పనిలో అమిత్ షా కూడా ఆయనకు సహాయం చేస్తున్నారు.అందుకే "జెండా రాహుల్‌ది కానీ ఎజెండా అమిత్ షా ది" అనేది.

ఇప్పుడు సెప్టెంబర్ 12 13 తేదీలలో ఢిల్లీలో బ్రిక్స్ BRICS సదస్సు రాబోతోంది, అలాగే సెప్టెంబర్ 5న ఉపాధ్యాయుల దినోత్సవం టీచర్స్ డే ఉంది.

ఇండియా గేట్ నుండి పోలీస్ హెడ్‌క్వార్టర్స్ వరకు ర్యాలీ తీస్తామని, ప్రభుత్వాన్ని ముట్టడిస్తామని, ఘేరావ్ చేస్తామని చెబుతున్నారు.

మహారాష్ట్రలో కూడా భాషా పరమైన అంశాలపై ఉద్ధవ్ ఠాక్రేను దెబ్బతీయడానికి షిండే వర్గం ప్రయత్నిస్తోంది.

అయితే ఈ పరిణామాల ప్రభావం యూపీ, పంజాబ్ ఎన్నికలపై పడే అవకాశం ఉందా? అని రాజకీయ విశ్లేషకులు తమ ఆలోచనలను వెల్లడిస్తున్నారు.

ఈసారి కూడా బొద్దింకలను ఇండియా గేట్ వద్ద అమిత్ షా హడావుడి చేయనిస్తారా? అనే గందరగోళంలో రాజకీయ పండితులు తల మునకలై ఉన్నారు.

అమిత్ షా ఏం చేస్తారనేది పక్కన పెట్టి గూగుల్ లో కాక్‌రోచ్‌ల జీవితకాలం గురించి వెతికితే, వాటి ఆయుష్షు కేవలం ఆరు నుండి ఎనిమిది నెలలు మాత్రమే అని తెలుస్తుంది.

**▪ వీళ్ల హడావుడి మొదలై రెండు మూడు నెలలు అయ్యింది. ఈ బొద్దింకలందరూ ఇప్పుడు ఎగరడానికి ప్రయత్నిస్తున్నారు. బొద్దింకలో ఎగిరే సమయం వచ్చిందంటే వాటి జీవితకాలం ముగిసిపనుందని అర్థం.**

ఎగిరే కాక్‌రోచ్‌లను జనాలు చెప్పులతో కొట్టి చంపుతారు.

వీళ్లు కూడా అంతమవడానికి సిద్ధంగా ఉన్నారు. జూలై 20న జరిగిన లాఠీఛార్జ్ తర్వాత జరిగిన పరిణామాలను గమనిస్తే.. త్వరలోనే వీరికి తృణమూల్ కాంగ్రెస్ నేతలకు పట్టిన గతే పడుతుందని తెలిసిపోతుంది. ఇప్పుడు మూడు వారాల్లోనే అది మొదలైంది.
ప్రస్తుతం మోదీని తిడితే చాలు "మీడియా" కెమెరాలు పెట్టి హైలైట్ చేస్తుంది.ప్రభుత్వాన్ని ముట్టడిస్తాం అంటున్నారు.

**▪ అస్సలు ఆ ముట్టడి అనే పదానికి అర్థం తెలుసా? ఒక చీమ వచ్చి నేను హిమాలయ పర్వతాన్ని ముట్టడిస్తాను అన్నట్లు ఉంది. హిమాలయం పరిమాణం ఏంటి, చీమ పరిమాణం ఏంటి?**

కేవలం మాటలతో ఏమీ అవ్వదు.మోదీ, అమిత్ షాల శరీర పరిమాణం చూస్తేనే వాళ్లను కౌగిలించుకోవడానికి కూడా వీరి చేతులు చాలవు... అలాంటిది వీళ్లు ప్రభుత్వాన్ని ముట్టడిస్తారట.
పదాల అర్థాలు తెలియని వాళ్లంతా జర్నలిస్టుల అవతారం ఎత్తారు.ప్రకటన "ఏలాన్" చేసేది ఒక అథారిటీ లేదా సైన్యాధిపతి.

**▪ వీధిలోమొరిగే కుక్కల అరుపులను ప్రకటన అనరు. తోక ముడుచుకుని పారిపోయే వాళ్లు చేసేదాన్ని ప్రకటన అంటారా? ఈ విన్యాసాలన్నీ కేవలం వినోదం కోసమే అనుకుంటారు.**

**సోషల్ మీడియాలో ఎగురుతున్న వీరందరికీ త్వరలోనే అసలు విషయం తెలుస్తుంది. బిజెపి చాలా తెలివిగా వీరి వెనుక ఉన్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను ఎక్స్‌పోజ్ చేసింది.**

**▪ డబ్బుల కోసం అమ్ముడుపోయే ఈ ఇన్‌ఫ్లుయెన్సర్లకు రేపు కాంగ్రెస్ ప్రతివారం డబ్బులు ఇవ్వలేదు. ఎందుకంటే కాంగ్రెస్ దగ్గర డబ్బు లేదు, బిజెపి దగ్గర డబ్బు ఉంది.**

సోషల్ మీడియాను రాజకీయాల్లోకి తెచ్చింది మోదీ యే.ఈరోజు ప్రతి పార్టీలో ఐటీ సెల్, డిజిటల్ సెల్ ఉన్నాయి అంటే దానికి కారణం ఆయనే. కానీ ఆయన ఎప్పుడో ఆ పాత మోడల్‌ను మార్చేసి ముందుకు వెళ్ళిపోయారు.

వీళ్లేమో ఇంకా పాత మోడల్ నే పట్టుకుని కూర్చున్నారు. మోదీ ముంబై నుండి రాజధాని ఎక్స్‌ప్రెస్ ఎక్కి బరోడా, రత్లాం దాటి ముందుకు వెళ్ళిపోతుంటే, వీళ్లు ఇంకా బరోడాలోనే ఉండి మోదీని పట్టుకుంటాం అంటున్నట్లు ఉంది.

**ఇది అవుట్‌డేటెడ్ రాజకీయం.ఇప్పుడు అందరి చేతుల్లో స్మార్ట్‌ఫోన్‌లు ఉన్నాయి, 2జీ ఫోన్‌లు ఎవరు వాడుతున్నారు?.2014 నాటి వ్యూహాలతో, సోషల్ మీడియాలో మోదీని ఓడిస్తామనడం హాస్యాస్పదం.**

**▪ బిజెపి టార్గెట్ చాలా స్పష్టంగా ఉంది.యూపీ లోక్‌సభ ఎన్నికల్లో జరిగిన నష్టాన్ని పూర్తిగా భర్తీ చేయడమే వారి లక్ష్యం.**

**దానికి నిదర్శనం ఏంటంటే... నవంబర్ 2024 లో సమాజ్‌వాదీ పార్టీ .. వ్రా కి చెందిన 9 ఖాళీ అయిన అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగితే, అందులో 7 స్థానాలను బీజేపీ గెలుచుకుంది.**

**▪ ఈ విషయం సోషల్ మీడియా రీల్స్ చేసుకునే ఈ పిల్లలకు తెలియదు.**

**మోదీ జుట్టు ఊరికే తెల్లబడలేదు.ఎండలో నిలబడి, నిద్రలో కూడా రాజకీయం చేసే నాయకులతో వీరు పగటి కలలు కంటూ పోటీ పడలేరు.**

పూణేలో 10 రోజుల పాటు వందలాది గణపతి మండపాల్లో ఇటువంటి గర్జనలు ఎన్నో జరుగుతాయి. కాబట్టి ఈ విద్యార్థుల గర్జన వల్ల ఏమీ రాదు, ప్రతిపక్షాలవి కేవలం టైమ్ పాస్ సభలు.

**▪ కమెడియన్ రాజు శ్రీవాస్తవ చేసిన ఒక మిమిక్రీ గుర్తు చేసుకోవాలి.**

యజమాని ఒక ఖరీదైన కుక్కను తెచ్చి దానికి టామీ అని పేరు పెడతాడు.యజమాని బంతిని విసిరితే ఆ కుక్క పరిగెత్తుకుంటూ వెళ్లి దాన్ని నోట కరుచుకుని తెచ్చి ఇస్తుంది, మళ్లీ విసిరితే మళ్లీ తెస్తుంది.

**ఈ బొద్దింకల గర్జనల పరిస్థితి కూడా అంతే, యజమాని బంతి విసురుతుంటాడు, వీళ్లు వెళ్లి తెస్తుంటారు. అంతకుమించి దీనివల్ల ఏమీ రాదు.**

**▪ జంతర్ మంతర్ పరిణామాల తర్వాత బిజెపి అభిమానులు, ప్రజలు కొంచెం డిప్రెషన్ లో ఉన్నారు. అసలు ఏం జరుగుతుందో అర్థం కాలేదు. కానీ ఇప్పుడు అర్థమైంది. ఇదంతా కేవలం ఒక నౌటంకి (నాటకం), ఒక ఆట మాత్రమే అని, దీన్ని కేవలం ఎంజాయ్ చేయాలి.**

కపిల్ శర్మ షో మాదిరిగా, రాహుల్ గాంధీ ఎంటర్‌టైన్‌మెంట్ ఇస్తున్నారు, మనం దాన్ని ఎంజాయ్ చేయాలి తప్ప సీరియస్ అవ్వాల్సిన అవసరం లేదు.
సీరియస్ నెస్ లేని రాహుల్ గాంధీ రాజకీయాలను ప్రజలు ఒక వినోదంగా మాత్రమే చూస్తున్నారు. అందుకే అనేది....

**జెండా రాహుల్‌ది, ఎజెండా అమిత్ షాది**

